క్లుప్తంగా

వెదుల్లవలసలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని వెదుల్లవలస గ్రామంలో అంబేడ్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన శివ శంకర్ వరప్రసాద్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు.ఎస్.వి.ఎస్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు, మాతృభూమి సేవా సంఘం ప్రతినిధి బూర్లె పైడినాయుడు, కాలనీ యువత సర్ధార్,వినయ్,రమేష్,జానకి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధినిరోధక టీకాలు



చినగుడిపాలలో పశువైద్యశిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రామునాయుడు

వేపాడ: మండలంలోని చినగుడిపాల, బోజంకివానిపాలెం గ్రామాల్లో శనివారం పశువైద్యశిబిరాలు నిర్వహించారు.ఈ శిబిరాల్లో సుమారు 200 పశువులకు పశువైద్య సిబ్బంది వ్యాధినిరోధక టీకాలు వేశారు. శిబిరాలను ప్రారంభించిన సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ పాడిరైతులు పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశుపోషణలో పశువైద్య సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. గోపాలమిత్ర బోజంకి సింహాద్రప్పడు, బానాది, కుమ్మపల్లి ఏహెచ్ఏలు సతీష్, కాంతారావు, తదితరులు సేవలందించారు.

ఓట్ల తొలగింపు దరఖాస్తులపై విచారణ



దేవాడలో విచారణ చేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుదర్శనదొర

కొత్తవలస: ఇటీవల మండలంలో మరణించిన 158 మంది ఓట్ల తొలగింపునకు పది గ్రామాల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్‌లు ఫారం-7 లు అందజేశారు. వీటిపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుదర్శనదొర స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం విచారణ చేశారు. అనంతరం దేవాడ గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస మిశ్రాతో కలిసి చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన కుటుంబ సభ్యులను విచారించారు. ఈసందర్భంగా సుదర్శనదొర మాట్లాడుతూ మరణించిన వారి ఓట్ల తొలిగింపునకు ఫారం -7లను ఒక బూత్‌లెవెల్ ఏజెంట్ అయిదుకంటే ఎక్కువ అందిస్తే అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం అందిన 158 ఫారం-7లు సక్రమంగానే ఉన్నాయని సంబంధిత ఓట్లను తొలగిస్తామని చెప్పారు. డీటీ రమేష్, పలువురు వీఆర్‌ఓలు వారి వెంట ఉన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

దత్తిరాజేరు: మండల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడు నివాసం వద్ద ఆదివారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి శనివారం తెలిపారు. ఈనెల 27వ తేదీన ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్రలో భాగంగా గజపతినగరంలో బహిరంగ సభను నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహకాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం



సాధించిన సిల్వర్ మెడల్‌తో ప్రసన్నకుమార్

గంట్యాడ: మండలంలోని పెదవేమలి ఉన్నత పాఠశాల పీడీ(ఫిజికల్ డైరెక్టర్)గా పని చేస్తున్న పి.ఎల్.ప్రసన్న కుమార్ జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో గేమ్స్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించారు. న్యూఢిల్లీలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో గేమ్స్ ఈనెల 16 నుంచి 19 వరకు జరిగాయి. ఈపోటీలో ఆర్‌రౌండర్ విభాగంలో ప్రసన్న కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు. ఆయనకు పెదవేమలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు శనివారం అభినందనలు తెలిపారు.

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



దత్తిరాజేరు: చౌదంతివలసలో మహిళలకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

దత్తిరాజేరు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని చౌదంతి వలస గ్రామంలో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వా రా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. పథకాల అమలుతీరుపై ప్రజాభిప్రా యం తెలుసుకున్నారు. అలాగే వారి సమస్యలపై ఆరా తీశారు. పలువురు గృహాలు, పించ న్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరడం తో అర్హత ఉంటే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల న్నింటి నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా, అర్హత ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. పథ కాల మంజూరు కోసం ఎవరికీ రూపాయి లంచం ఇవ్వాల్సిన పని లేదని, ఎవ రి సిఫార్సులూ అవసరం లేదని అన్నారు. అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా అ మలు చేసిన పథకాలు సైతం అర్హులకు అందేవి కాదని, జన్మభూమి కమిటీ లకు లంచాలు ఇచ్చిన వారికే అందేవని గుర్తు చేశారు. అన్నివర్గాల సంక్షేమానికి పాటు పడుతున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాల ని ప్రజలను కోరారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు. సర్పంచ్ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనా యుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం



చీపురుపల్లిరూరల్: ఇటకర్లపల్లిలో వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చీపురుపల్లిరూరల్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, ఆపార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, యువ నాయకుడు బెల్లాన వంశీకృష్ణ అన్నారు. మండలంలోని ఇటకర్లపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని, పేదల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఎంపీడీఓ గిరిబాల, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి, స్థానిక సర్పంచ్ మీసాల వెంకటరమణ, నాయకులు కరిమజ్జి శ్రీనివాసరావు,బెల్లాన త్రినాథ్, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా త్రినాథరావు



బెల్లాన త్రినాథరావు

చీపురుపల్లి: సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా మండలంలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బెల్లాన త్రినాథరావు నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మాన్యువల్ స్కావెంజర్ల ఎంప్లాయిమెంట్‌తో పాటు వారి పునరావాసం, అమలవుతున్న పథకాలను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ నియామకం జరిగింది. ఆ కమిటీలో మెంబర్‌గా త్రినాథరావుకు అవకాశం లభించింది. ఈయన రామలింగాపురం పీఏసీఎస్ అధ్యక్షుడిగా గతంలో పలుదఫాలు పని చేశారు. వైఎస్సార్‌సీపీలో సీనియర్ నాయకుడిగా సేవలందిస్తున్నారు. ఆయనతో పాటు పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన రౌతు కనకరాజు కూడా కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



కొత్తవలస: బలిఘట్టాం గ్రామంలో వృద్ధురాలికి మందుల కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, పలువు రు ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష ' కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో శనివారం వైద్యశిబిరాలు నిర్వహించారు. శిబిరాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించి, వైద్యశిబిరాలను పర్యవేక్షించారు. శిబిరాల వద్ద అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు.

– సాక్షి నెట్‌వర్క్



బొండపల్లి: వెదురువాడలో మహిళకు మందులు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



చీపురుపల్లి: చీపురుపల్లి సచివాలయం-5లో మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, తదితరులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కొండదాడి గ్రామంలో మందుల కిట్ అందజేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు



గుర్ల: పెనుబర్తిలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సన్యాసినాయుడు, తదితరులు



గంట్యాడ: మదనాపురంలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి



జామి: జామిలో వృద్ధుడికి మందులు అందజేస్తున్న డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి, సర్పంచ్ చిప్పాడ లక్ష్మి



దత్తిరాజేరు: ఆర్.రామచంద్రాపురంలో కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్ బేత శ్రీదేవి



లక్కవరపుకోట: గనివాడలో వైద్యసేవలందిస్తున్న సిబ్బంది

లలితా త్రిపురసుందరిగా దర్శనం



లక్కవరపుకోట: సీతారామపురంలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

చీపురుపల్లి/జామి/బొండపల్లి/ లక్కవరపుకోట: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చీపురుపల్లిలోని కనకమహాలక్ష్మి ఆలయం, జామి మండలంలోని భీమసింగి, అలమండ, జామి గ్రామాల్లోని దుర్గాదేవి ఆలయాల్లో, బొండపల్లి మండలం, దేవుపల్లిలోని రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు శనివారం లలితా త్రిపురసుందరిదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. లక్కవరపుకోట మండలంలోని సీతారామపురంలో దుర్గాదేవి మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.



చీపురుపల్లి: లలితా త్రిపురసుందరిదేవీ అలంకరణలో చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారు



బొండపల్లి: దేవుపల్లిలోని రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జామి: అలమండ దుర్గాదేవి ఆలయంలో లలితా త్రిపురసుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి



రాచకిండాంలో ఇళ్లనిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని మండలంలోని రాచకిండాం గ్రా మంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం గృహ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని, నిర్మా ణాల దశల ఆధారంగా సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణమూర్తిరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కండి

వేపాడ: ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డేలో భాగంగా బొద్దాం జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మా ణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ లేఅవుట్‌లో చాలావరకు నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన వారు కూడా పూర్తి చేసి వారితో పాటు గృహప్రవేశాలకు సిద్ధం కావాలని కోరారు. ఎంపీడీఓ కూర్మనాథ్‌పటా్నయక్, గృహనిర్మాణశాఖ ఏఈ అప్పలనాయుడు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వేపాడ: బొద్దాంలో నిర్మాణం పూర్తయిన ఇంటి వద్ద ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య
- 27న బహిరంగ సభ



బహిరంగ సభకు స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే

గజపతినగరం: ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్ర ఈనెల 27న గజపతినగరం చేరుకుంటుందని, ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగసభను విజ యవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని, జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు బస్సు యాత్ర ద్వారా వివరించనున్నట్లు చెప్పారు. బస్సు యాత్రలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఇతర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' అన్న విషయాన్ని ప్రజలకు బస్సు యాత్ర,బహిరంగ సభల ద్వారా వివరించనున్నట్లు పేర్కొన్నారు.

బహిరంగసభకు స్థల పరిశీలన

మండల కేంద్రంలోని మెంటాడ జంక్షన్‌లో నిర్వహించనున్న సామాజిక బస్సు యాత్ర బహిరంగ సభకు ఎమ్మెల్యే అప్పలనరసయ్య పార్టీశ్రేణులతో కలిసి స్థల పరిశీలన చేశారు. సభకు వచ్చే జనాలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పురిటిపెంట వైస్ సర్పంచ్ మండల సురేష్, గజపతినగరం పీఏసీఎస్ అధ్యక్షుడు కె.ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడిరాజు, సీనియర్ నాయకులు ప్రభూజీ రాజు, బెల్లాన త్రినాథరావు, జేసీఎస్ కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం, లెంక గణేష్ ,పలు గ్రామ సర్పంచ్‌లు ఉన్నారు.

ఎందుకో ఈ హడావుడి..!

- రేషన్ పంపిణీ చేసినా తీసుకోకుండా రగడ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్తల నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రావివలస సర్పంచ్ మణికంఠ, పలువురు లబ్ధిదారులు

చీపురుపల్లి: మండలంలోని రావివలస గ్రామానికి చెందిన సర్పంచ్ పనస మణికంఠ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ కార్యకర్తలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన పేరుతో హడావుడి సృష్టించారు. రేషన్ బియ్యం ఇవ్వలేదని, తక్షణమే లబ్ధిదారులకు రేషన్ ఇప్పించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదు ట శనివారం సాయంత్రం బైఠాయించి నిరసనకు దిగారు. గ్రామంలో 95 శాతానికి పైగా రేషన్ తీసుకున్నామని, ఈ నిరసనకు తమకు ఎలాంటి సంబంధం లేదని, అంతేకాకుండా పార్టీల పేరుతో రాజకీయ రంగు పులిమేందుకు టీడీపీ శ్రేణులు చూస్తున్నారని ఆ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రావివలసలో 338 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా మొదటి వారంలోనే బియ్యం పంపిణీ చేసేవారు. అయితే ఈనెల 18 వరకు జరగలేదు. ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు ఈనెల 18న తహసీల్దార్ సురేష్‌ను కలిసి సమస్య వివరించారు. తహసీల్దార్ సంబంధిత గ్రామ మొబైల్ వాహనం ఆపరేటర్‌ను సంప్రదించగా ఆయనకు ప్రమాదం జరిగిందని, అందుకే రాలేనట్లు సమాచారం తెలుసుకున్నారు. గ్రామంలో రేషన్ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే బియ్యం వృథా కాకుండా పీఏసీఎస్ అధ్యక్షుడు అప్పారావు రేషన్ బియ్యాన్ని ఒక చోటకు చేర్చి 318 కార్డులకు పంపిణీ చేశారు. మిగిలిన 20 కార్డుదారులు అక్కడికి వెళ్లడం తమకు ఇష్టం లేదని, తమకు నచ్చిన చోటుకే తీసుకువచ్చి బియ్యం ఇవ్వాలని పట్టుబట్టి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. రావివలస పక్క గ్రామమైన గురానపేటలో బియ్యం ఇప్పిస్తామని తహసీల్దార్ వారించినప్పటికీ ఆయన మాట లెక్క చేయకుండా తాము అడిగిన చోటే ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో వీరికి రావివలస సచివాలయం వద్ద బియ్యం అందజేసే ఏర్పాట్లు తహసీల్దార్ చేశారు. సక్రమంగా వచ్చిన బియ్యం తీసుకునేందుకు కూడా టీడీపీ శ్రేణులు ఇలా రాజకీయం చేయడం తగదని పలువురు చర్చించుకుంటున్నారు.

సచివాలయాలతో సేవలన్నీ ఒకే చోట



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, నాయకులు

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందుతున్నాయని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. మండ లంలోని పెదమానాపురంలో రూ.80 లక్షలతో నిర్మించిన గ్రామ సచి వాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సా ర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనాలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా సీఎం జగన్ సాకారం చేశారని అన్నారు. ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా ప్రభుత్వ సేవలు, రైతుల కు విత్తనాలు, ఎరువులు ఊళ్లలోనే అందుతున్నాయని చెప్పారు. జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, సర్పంచ్ గొటివాడ దాసు, ఎంపీటీసీ కన్నయ్య,ఏఎంసీ చైర్మన్ ముత్యా లనాయుడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, పీఆర్ జేఈ టి.రమ తదితరులు పాల్గొన్నారు.

చెట్టు నరికివేత కేసుపై విచారణ



తహసీల్దార్, ఇతర అధికారులను విచారిస్తున్న జడ్జి వాణి

శృంగవరపుకోట: పట్టణంలో ఓ టేకు చెట్టు నరికివేతకు సంబంధించి గత నెల 23న విచారించిన ప్రీలిటిగేషన్ కేసును స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులోన్యాయమూర్తి ఎస్.వాణి శనివారం పునఃవిచారణ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారంటూ అధికారులను జడ్జి ప్రశ్నించారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు బదులిస్తూ సెప్టెంబర్ 30న వివిధ శాఖల అధికారులతో చెట్ల నరికివేత నివారణ, పర్యావరణ పరిరక్షణపై సమావేశం ఏర్పాటు చేశామని, ఇకపై పూర్తిస్థాయి అనుమతులు లేనిదే చెట్లు తొలగించకూడదని స్పష్టం చేశామన్నారు. గతంలో తొలగించిన టేకు చెట్టు స్థానే అక్టోబర్ 13న పది మొక్కలు నాటినట్లు ఫొటోలను కోర్టుకు సమర్పించారు. విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా ఉన్న కొమ్మలు మినహా చెట్లు తొలగించకూడదని, ఏఈకి చెప్పామన్నారు.టేకు చెట్టు వేలం వేసిన రసీదు ప్రతిని కోర్టుకు సమర్పించాలని చెప్పగా, త్వరలో వేలం నిర్వహించి ఇస్తామని చెప్పారు. కాగా ఈ కేసును నవంబర్ 4వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ప్రకటించారు.